నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

సోమవారం 30 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 30, 2023 | HYDERABAD | పేజీలు : 16 PAGES




రోడ్ షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి మల్లారెడ్డి

## కాంగ్రెస్, బీజేపీలు రాష్ట్రానికి చేటు

- మంత్రి మల్లారెడ్డి
- రోడ్ షోకు పోటెత్తిన జనం
- మేడ్చల్ వీధులన్నీ గులాబీమయం

I





సోషల్ మీడియాలో దుమ్ములేపాలె..

# గులాబీ సైన్యం దమ్ము చూపాలె..

12

*2014 కంటే ముందు ఎట్లుండే.. ఇప్పుడు ఎట్లున్నది*

- హైదరాబాద్ అభివృద్ధిని ప్రజలకు వివరించండి
- నాడు - నేడు ఫొటోలు తీసుకోండి
- ప్రతి ఓటరును కలవండి..
- తొమ్మిదిన్నరేండ్లలో ఏం చేశామో చెప్పండి
- గెలిచాక ఏం చేస్తామో తెలుపండి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్
- ఎల్బీనగర్ వేదికగా గ్రేటర్ గులాబీ శ్రేణులకు దిశానిర్దేశం

హైదరాబాద్‌ను విశ్వనగరంగా మార్చేందుకు ప్రణాళికాబద్ధంగా అభివృద్ధికి అడుగులు వేస్తున్నామని మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. తొమ్మిదిన్నరేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రతి గులాబీ సైనికుడు సగర్వంగా చెప్పాలన్నారు. 2014 కంటే ముందు హైదరాబాద్ ఎట్లా ఉండే..ఇప్పుడెంట్ల ఉందో ప్రజలను కలిసి వివరించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్‌లు, నీటి ట్యాంకుల వద్ద ఫొటోలు దిగి నాడు-నేడు ఫొటోలతో సోషల్ మీడియాలో దుమ్ములేపి.. దమ్ము చూపాలని మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. ఆదివారం ఎల్బీనగర్ వేదికగా జరిగిన బూత్‌లెవల్ కార్యకర్తల సమావేశంలో గ్రేటర్ బీఆర్ఎస్ శ్రేణులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. యువత సోషల్ మీడియాను అస్త్రంగా చేసుకుని 30 రోజుల పాటు కష్టపడాలని సూచించారు.

**- సిటీబ్యూరో/ వనస్థలిపురం, అక్టోబర్ 29**




## పద్మవ్యూహం చీల్చి.. వ్యూహాత్మక దారి



- ట్రాఫిక్ చిక్కులు తప్పిస్తున్న ఎస్ఆర్‌డీపీ
- నాడు గంటలు... నేడు నిమిషాల్లోనే ప్రయాణం
- సమైక్యపాలకులకు భిన్నంగా రవాణా వ్యవస్థ మెరుగు
- ఉమ్మడి పాలనలో ఏండ్లకు ఏండ్లుగా ప్రాజెక్టుల నిర్మాణం
- బీఆర్ఎస్ హయాంలో ఏకంగా 36 ప్రాజెక్టుల అందుబాటులోకి
- పురోగతిలో మరో ఎనిమిది ప్రాజెక్టులు
- రెండో దశ ఎస్ఆర్‌డీపీ పనులకు ప్రతిపాదనలు

సెంటర్ స్ప్రెడ్..

## ఓటు మన హక్కు

సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర

- ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవాలి



సిక్‌చావనీలో సిక్కులతో మాట్లాడుతున్న సైబరాబాద్ పోలీసు కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర

## గాంధీభవన్‌లో ఆగని నిరసనలు

10

- కాంగ్రెస్‌లో చల్లారని టికెట్ల లొల్లి
- రేవంత్ లక్ష్యంగా అసమ్మతి మంటలు



## కాంగ్రెస్‌లో లీడర్లకే గ్యారంటీ లేదు

- ఆరు గ్యారంటీలను నమ్మేదెవరు..?
- బీఆర్ఎస్‌వి 65 పథకాలు గ్యారంటీ
- పదేండ్ల అభివృద్ధితో హ్యాట్రిక్ ఖాయం
- జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

I